




# కరపత్రం

SINCE 2014

ఆదివారం సెప్టెంబర్ 28 2025 | సంపుటి :0 | సంచిక :340 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## మాటువేసిన ఉగ్రమూకలు

### చొరబాట్లకు సిద్ధంగా సరిహద్దుల్లో ఉగ్రవాదులు..

## బీఎస్ఎఫ్ ఐజీ వెల్లడి


బాందిపోరా, కుప్వారా సెక్టార్లలోని ఎల్ఓసీ మీదుగా ఉన్న ల్యాంచ్ ప్యాడ్‌లలో ఉగ్రవాదుల ఉనికి ఉన్నట్టు గుర్తించామని బీఎస్ఎఫ్ ఐజీ తెలిపారు. వారు సమయం కోసం వేచిచూస్తున్నారని, అయితే ఆర్మీ, బీఎస్ఎఫ్ అధునాతన నిఘా సాధనాలతో అప్రమత్తంగా ఉందని చెప్పారు.

2లో

## రూ.60,000 కోట్ల

### విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన మోదీ

ఒడిశాలో 2024 జూన్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ రాష్ట్రంలో ప్రధాని మంత్రి పర్యటించడం ఇది ఆరోసారి. ఝార్సుగూడలో ఏడేళ్ల తర్వాత ఆయన పర్యటించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.



ఝార్సుగూడ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒడిశాలోని ఝార్సుగూడ నుంచి రూ.60,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను శనివారం నాడు ప్రారంభించారు. టెలి కమ్యూనికేషన్లు, రైల్వేలు, హైయర్ ఎడ్యుకేషన్ వంటి రంగాలు ఇందులో ఉన్నాయి. పేజీ 2లో ▶

## ఉప్పొంగి ప్రవహిస్తున్న మూసీ.. ఎంజీబీఎస్‌ను పరిశీలించిన రంగనాథ్



హైదరాబాద్: మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఎంజీబీఎస్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## పథకం ప్రకారమే ఎంజీబీఎస్‌ను ముంచేశారు: కేటీఆర్



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి పథకం ప్రకారమే ఎంజీబీఎస్‌ను ముంచారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మూసీ ప్రాజెక్టు కోసమే సీఎం కిరాతకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరద హెచ్చరికలు ఉన్నా జలాశయాల నుంచి నీరు విడుదల చేయలేదని, ఉద్దేశ పూర్వకంగానే జంట జలాశయాల నుంచి నీరు వదల్లేదని ఆక్షేపించారు. మూసీ ప్రాంత వాసులను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు తెరిచారని విమర్శించారు. ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎంజీ బస్టాండ్ ఎందుకు మునిగిందని కేటీఆర్ ప్రశ్నించారు.

## సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు



ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు

యువతలో స్కిల్స్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు

వారి సహకారంతోనే ఎటిసి సెంటర్లు ఏర్పాటు

స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు

మల్లేపల్లి ఎటిసి సెంటర్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు.

పేజీ 2లో ▶

## తెలంగాణలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

నగర పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్

హోంశాఖ ప్రత్యేకకార్యదర్శిగా సివి ఆనంద్

ఆర్టీసీ ఎండిగా నాగిరెడ్డి నియామకం

2 లో



## ఉపరితల ఆవర్తన ప్రభావం.. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్ష సూచన



హైదరాబాద్: తెలంగాణ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. పేజీ 2లో ▶

## స్కూల్‌కు ప్రవేశ పరీక్ష..

### సుప్రీంకోర్టును ఆశ్రయించిన 11ఏళ్ల విద్యార్థి

స్కూల్లో అడ్మిషన్ పొందడానికి ప్రవేశపరీక్ష నిర్వహిస్తుండడంపై ఓ 11 ఏళ్ల విద్యార్థి సుప్రీంకోర్టు ను ఆశ్రయించాడు.


2 లో

## బీసీ రిజర్వేషన్ జీవో రద్దు పిటిషన్‌పై విచారణకు హైకోర్టు అంగీకారం



2 లో

## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి: అభిమానులకు పవన్ సూచన



హైదరాబాద్: హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవాలని అభిమానులకు ఏపీ డిప్యూటీ సీఎం, సినీనటుడు పవన్ కల్యాణ్ సూచించారు. జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఈమేరకు దిశానిర్దేశం చేశారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరద కారణంగా ఎంజీబీఎస్‌తో పాటు పరిసరాలు నీటమునిగాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని వివరించారు. ప్రభుత్వ సూచనలు, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచించారు.

## డీఎంకేకు ఓటేస్తే భాజపాకు వేసినట్లే: విజయ్



తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ తమిళనాడు అధికార డీఎంకే, భాజపాలపై మండిపడ్డారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పశ్చిమ కొంగు ప్రాంతంలో ప్రచారాన్ని నిర్వహించిన విజయ్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడు అధికార డీఎంకే ఓటు వేస్తే భాజపాకు వేసినట్లేనని అన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో స్టాలిన్ ప్రభుత్వం భాజపాతో పొత్తు పెట్టుకోవాలని చూస్తుందని ఆరోపించారు. పరిస్థితులకు అనుగుణంగా మారిపోవడం అధికార పార్టీ నేతలకు వెన్నతో పెట్టిన విద్యని అన్నారు. పేజీ 2లో ▶

## జీఎస్టీ తగ్గింపు ఎలాంటి సంస్కరణ

దేశ ఆర్థిక వ్యవస్థ స్థితి ఏమిటి? ఈ విషయాన్ని తెలుసుకునేందుకు నేను నెల నెలా రిజర్వ్ బ్యాంక్ బులెటిన్ కోసం ఎదురుచూస్తుంటాను. స్థూల దేశీయోత్పత్తి, ద్రవ్యోల్బణం, ఉపాధి, వాణిజ్యం మొదలైన కీలక సూచికల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం పనితీరును విశ్లేషించే ‘స్టేట్ ఆఫ్ ది ఎకానమీ’ (దేశ ఆర్థిక వ్యవస్థ స్థితి) వ్యాసాన్ని శ్రద్ధాసక్తులతో చదువుతాను. ఆ వ్యాసం ఆరంభంలో ఒక హెచ్చరిక ఉంటుంది. అది నన్ను తప్పక ఉల్లాసపరుస్తుంది. సెప్టెంబర్ బులెటిన్‌లోని ఆ హెచ్చరిక ఇలా ఉన్నది: ‘ఈ వ్యాస రచనలో డాక్టర్ పూనమ్ గుప్తా (డిప్యూటీ గవర్నర్) సమకూర్చిన మార్గదర్శకత్వం, నిశితంగా చదివి మార్పులు, చేర్పులకు చేసిన సూచనలను కృతజ్ఞతాపూర్వకంగా అంగీకరిస్తున్నాము... ఈ వ్యాసంలో వ్యక్తమైన అభిప్రాయాలు రచయితలవే గానీ, భారతీయ రిజర్వ్ బ్యాంక్ అభిప్రాయాలు కావు’. ఈ మాటలు నాకు గొప్ప వినోదం. ఎందుకంటే గవర్నర్ ఆమోదం, అనుమతి లేకుండా ఒక్క మాట కూడా ఆర్బీఐ నుంచి వెల్లడవదు. డిప్యూటీ గవర్నర్ అకడమిక్ పరిశోధనా పత్రం లేదా ప్రసంగం సైతం ముందుగా గవర్నర్ ఆమోదం పొంది తీరుతుంది. ఏవైనా ఆయన అనుమతితో మాత్రమే జరుగుతాయి.ఆ హెచ్చరికను ఎవరూ సీరియస్‌గా తీసుకోరు. ఆ వ్యాసాన్ని దేశంలో చాలా మంది, ముఖ్యంగా అర్థశాస్త్ర బోధన, పరిశోధనలలో ఉన్నవారు చదువుతుంటారు. దాని నుంచి విస్తారంగా ఉటంకింపులు చేస్తారు. ఆ వ్యాసంలో పదే పదే ప్రస్తావితమయ్యే పదం ఒకటి ఉన్నది: ‘అనిశ్చితి’. అవును, అనిశ్చితే, ఒకచోట కాదు, ఎల్లెడలా. ద్రవ్యోల్బణం, ధరలు, ఉద్యోగిత, వేతనభత్యాలు, పెట్టుబడులు, ఆదాయాలు, పన్నులు, విదేశీ వాణిజ్యం మొదలైన విషయాలలో ఎంతో అనిశ్చితి. ప్రభుత్వమూ, రిజర్వ్ బ్యాంక్ కూడా ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాయి, మరెన్నో చర్యలు చేపట్టాయి. అయినా అనిశ్చితే! ఈ అనిశ్చితి ఆర్థికేతర రంగాలకూ వ్యాపించింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్, ఓటర్ జాబితాలు, ఎన్నికల, చట్టాలు, వాటిని అమలుపరిచే విధి విధానాలు, విదేశాంగ విధానం, ఇరుగుపొరుగు దేశాల పట్ల అనుసరించాల్సిన విధానం మొదలైన విభిన్న విషయాలలో కూడా అనిశ్చితి ఎక్కువగానే ఉన్నది. వాస్తవంగా అనిశ్చితి అనేది ఆర్థికంగా, ఇతరత్రా దేశ ప్రస్తుత స్థితిగతులను నిర్వచిస్తోంది.భారత ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుత అనిశ్చిత పరిస్థితులకు కారణమేమిటి? రిజర్వ్ బ్యాంక్ చెప్పే మాట ఒక్కటే: ‘ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిన కోలుకొంటోంది’. ఇక్కట్ల నుంచి బయటపడేందుకు ప్రభుత్వం మాదిరిగానే రిజర్వ్ బ్యాంక్ కూడా ఏదో ఒక అంశాన్ని ఆసరాగా తీసుకోవడం పరిపాటి. ఆర్థిక వ్యవస్థను సమస్యల నుంచి గట్టెక్కించేందుకు ప్రభుత్వానికి తట్టిన తరుణోపాయం వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రేట్ల తగ్గింపు. ఈ రేట్ల తగ్గింపు జీఎస్టీ సంస్కరణల్లో ఒక మైలు రాయి అని రిజర్వ్ బ్యాంక్ అభివర్ణించింది. అవునా? జీఎస్టీని అధిక స్థాయిలో బహు విధంగా నిర్ణయించడమే అసలు పాపం. మరి ఆ అధిక, అనేక రేట్లను తగ్గించడంలో ‘సంస్కరణ’ ఏముంది? అయినా అదెలా సంస్కరణాత్మక చర్య అవుతుంది? జీఎస్టీ చట్టాల రూపకల్పన సక్రమంగా లేదు. జీఎస్టీ వ్యవస్థ నిర్మాణం తప్పుడు రీతుల్లో ఉన్నది. దాని నియమ నిబంధనలు తప్పు. పన్ను రేట్లు శుద్ధ తప్పు. బహు విధంగా, అందునా అత్యధికంగా ఉన్న పన్ను రేట్లను తగ్గించడమనేది పథ నిర్దేశక సంస్కరణ ఎలా అవుతుంది? అయితే జీఎస్టీ రేట్ల తగ్గింపుతో దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త ఉత్సాహం ఉరకలు వేస్తోంది. ఆ రేట్ల తగ్గింపుతో వినియోగదారులకు 2,00,000 కోట్ల రూపాయలు ఆదా అవుతాయని అంచనా వేస్తున్నారు. 2025%-26 ఆర్థిక సంవత్సరంలో రూ. 3,57,00,000 కోట్లు నామమాత్ర స్థూల దేశీయోత్పత్తికి వ్యతిరేకంగా ‘అదనపు’ డబ్బు 0.56 శాతం (ఇది జాతీయ రుణం- జీడీపీ నిష్పత్తిని కచ్చితంగా సూచిస్తుంది. ఈ నిష్పత్తిని దేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణంతో పోలిస్తే అప్పులను తిరిగి చెల్లించగల సామర్థ్యాన్ని సూచిస్తుంది. జాతీయ రుణం-జీడీపీ నిష్పత్తి అధికంగా ఉంటే ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదం వాటిల్లవచ్చు) మన దేశంలో కిరాణా విపణి వార్షిక విలువ రూ. 82,00,000 కోట్లు అని అంచనా. దీనికి వ్యతిరేకంగా ‘అదనపు’ డబ్బు 2.4 శాతంగా ఉన్నది. అదనపు కిరాణా వ్యయం వినియోగాన్ని పెంపొందిస్తుంది. అయితే దేశ ఆర్థిక వ్యవస్థపై ఈ పెరుగుదల ప్రభావాన్ని అత్యుక్తులతో చెప్పడం సబబేనా?

జీఎస్టీ రేట్ల తగ్గింపుతో వినియోగదారులకు ఆదా అయ్యే రూ.2,00,000 కోట్లు పూర్తిగా వినియోగంలోకి వెళ్లుతుందా? వెళ్లదు. అధికారిక సమాచారం ప్రకారం కుటుంబ రుణాల మొత్తం పరిమాణం జీడీపీలో 40 శాతానికి పెరిగింది. కుటుంబ పొదుపుల మొత్తం జీడీపీలో 18.1 శాతానికి పడిపోయింది. ఈ కారణంగా ఆదా అయ్యే జీఎస్టీ ‘డబ్బు’లో కొంత రుణాలు తీర్చుకోవడానికి, మరి కొంత పొదుపులు పెంచుకోవడానికి వినియోగమవుతుంది జీఎస్టీ రేట్ల తగ్గింపుతో వినియోగ వ్యయం పెరుగుతుందనే అంచనాతో నేను ఏకీభవిస్తున్నాను. అయితే అది వినియోగం, ఉత్పత్తి, పెట్టుబడి ఆవృతిని వేగవంతమూ, సమృద్ధమూ చేసేందుకు దోహదపడుతుందా? సర్కారీ-ఆర్థికవేత్తలు మాత్రమే ఈ ప్రశ్నకు సానుకూలంగా ప్రతిస్పందిస్తున్నారు. ఇతర ఆర్థికవేత్తలు సంభావ్య సానుకూలతలను సంశయిస్తున్నారు.జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రభావంపై ఆర్థిక మంత్రిత్వశాఖ, రిజర్వ్ బ్యాంక్ సంపూర్ణ ఏకీభావంతో ఉన్నాయి. జూన్ 19, 2025న ఆర్థిక మంత్రిత్వశాఖ సంప్రతింపుల కమిటీ పరిశీలనకు నివేదించిన ఒక పత్రంలో మొదటి రెండు పేజీలలోనే ఈ శీర్షికలు ఉన్నాయి: ‘ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెరిగిన అనిశ్చితిబీ మందగించిన ప్రపంచ వాణిజ్యం, పెట్టుబడులు’. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు ఇలా ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సజావుగా, సుదృఢంగా ఉన్నది. అయినా ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు కఠిన సంస్కరణలను అమలుపరిచేందుకు సుముఖంగా లేరు. నిజం చెప్పాలంటే వాటిని అమలుపరచగల పరిస్థితి కూడా లేదు. ‘జీవన సౌలభ్యం’, (ఒక వ్యక్తి లేదా సమాజం జీవన స్థితిగతుల నాణ్యతను సూచించే భావన. ఆర్థిక అవకాశాలు, విద్యా వైద్య వసతులు, మౌలిక సదుపాయాలు, పర్యావరణ స్వచ్ఛత మొదలైన అంశాల ప్రాతిపదికన జీవన సౌలభ్య స్థాయిని నిర్ధారిస్తారు) ‘వ్యాపార సౌలభ్యం’ (ఒక దేశంలో లేదా ప్రాంతంలో వ్యాపారం ప్రారంభించడం, నిర్వహించడం, నియమ నిబంధనలు పాటించడం ఎంత సులభంగా ఉందో తెలిపే సూచిక ఇది) గురించి ప్రధాన మంత్రి చక్కగా మాట్లాడుతున్నారు. అయితే మాటలతో అవి సిద్ధిస్తాయా? కఠిన సంస్కరణలను అమలుపరిచి తీరాల్సిందే.భారత్ సంపూర్ణంగా ఒక బహిరంగ, పోటీదాయక ఆర్థిక వ్యవస్థగా పరిణమించి తీరాలి. బహిరంగ ఆర్థిక వ్యవస్థగా మారే విషయంలో మన అనుభవం ఏమిటి? మనం ఒక ద్వారం తెరిస్తే ఒక కిటికీని మూసివేస్తాం! బహిరంగ ఆర్థిక వ్యవస్థ అనేది ప్రపంచంలోని సమస్త దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు నెలకొల్పుకునేందుకు సుముఖంగా, సంసిద్ధంగా ఉండాలి. ‘పోటీదాయక’ ఆర్థిక వ్యవస్థగా రూపొందాలంటే ప్రపంచ దేశాలతో మనం ద్వైపాక్షిక, బహుళ పాక్షిక వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలి. చిప్‌లు, నౌకలు తయారు చేయగలగడంతోనే ఏ ఆర్థిక వ్యవస్థా పోటీదాయక ఆర్థిక వ్యవస్థ కాదు, కాబోదు, కాలేదు. ఏ వస్తు సేవలతో ఏ దేశంతోనైనా పోటీపడగలమో ఆ వస్తు సేవలనే మనం ఉత్పత్తి చేయాలి.దక్షిణాసియా, ఆసియాన్ (ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య)తో మనం తొలుత పోటీపడాలి. ప్రపంచంలో అతి తక్కువగా ఏకీకృతమైన వాణిజ్య మండలాలలో సార్క్ (దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం)నే మొదట చెప్పాలి. సార్క్ దేశాల మధ్య వాణిజ్యం ఆ దేశాల మొత్తం అంతర్జాతీయ వాణిజ్యంలో 5 నుంచి 7 శాతం మాత్రమే. సార్క్ దేశాలతో భారత్ వాణిజ్యం 8 శాతం మాత్రమే. ఆసియాన్ దేశాలతో భారత్ వాణిజ్యం 11 శాతంగా ఉన్నది.మరో కఠిన సంస్కరణ నియంత్రణల తొలగింపు. ప్రతి ఒక్కరికీ- చట్టాలు అమలుపరిచే వారి నుంచి పన్నుల శాఖ అధికారుల దాకా- నియమ నిబంధనల పట్ల మహాప్రీతి. బిల్లుల ఉద్దేశాలు, లక్ష్యాల గురించి వివరిస్తారు గానీ నియమ నిబంధనలు, నియంత్రణలు, నోటిఫికేషన్లు, మార్గదర్శక సూత్రాల గురించి వెల్లడించరు. మన పాలనా వ్యవస్థలోని ఇటువంటి ధోరణుల వల్లే ఒక ఉత్తమ నిర్దుష్ట భావన అయిన జీఎస్టీ ‘గబ్బర్ సింగ్ ట్యాక్స్’గా మారింది. సరళీకృత ఆర్థిక విధానాలు ప్రారంభమైన తొలి దశ (1991-96 సంవత్సరాల మధ్య)లో వివిధ ఆర్థిక కార్యకలాపాలపై తొలగించిన నియంత్రణలు చాలావరకు ఏదో ఒక రూపంలో మళ్లీ వ్యవస్థలో అంతర్భాగమయ్యాయి! అయినా ప్రతిరోజూ మరిన్ని నియమ నిబంధనలు, నియంత్రణలు ప్రవేశపెడుతున్నారు! ఆర్థిక, వాణిజ్య కార్యకలాపాలకు అనవసర అవరోధాలుగా ఉన్న నియమ నిబంధనలు నియంత్రణలను తొలగించేందుకు ఒక సాధికార కమిటీని నియమించాలి. తద్వారా ఒక పెద్ద సంస్కరణకు ప్రభుత్వం పూనుకోవాలి. ప్రధానమంత్రి పదే పదే మాట్లాడుతున్న ‘జీవన సౌలభ్యం’ ‘వ్యాపార సౌలభ్యం’కు అది విశేషంగా తోడ్పడుతుంది. వృద్ధిరేటు పెరుగుదలకు కూడా అది దోహదం చేయగలదని నేను విశ్వసిస్తున్నాను. వస్తుసేవల పన్ను రేట్లు తగ్గింపు నిర్ణయం అనేది అసలు పాపానికి ప్రాయశ్చిత్తం చేసుకోవడం మాత్రమే. అంతకు మించి మరేమీ కాదు. ఆనందోత్సాహాలతో ఉత్సవం చేసుకునేందుకు ఆ నిర్ణయం తగదు.

# సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్ గా ప్రారంభింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు- విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు- నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ-సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతకి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుం టున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు



వస్తాయి.. చదుదు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు- నైపుణ్యాలు అవసరమని భావించామన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు- వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు- చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ , స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయని.. టెక్నికల్ స్కిల్స్ లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా లేని ఎక్విప్మెంట్ ఏటీసీల్లో ఉందన్నారు. ఒక్కొ ఏటీసీలో 170 నుంచి 200 మంది జాయిన్ అవుతారని తెలిపారు. ఏటీసీల్లో -ట్రైనింగ్ తీసుకున్నవారిలో 90 శాతం మందికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతకు చదువుతో పాటు- స్కిల్స్ ఉండాలని సూచించారు. నిరుద్యోగుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కానీ సొంత రాష్ట్రంలో పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నేరవేరలేదన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు- చేసిన 65 ఏటీ-సీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.

## స్కూల్‌కు ప్రవేశ పరీక్ష..

### సుప్రీంకోర్టును ఆశ్రయించిన 11ఏళ్ల విద్యార్థి

మొదటి పేజీ తరువాయి

స్కూల్లో అడ్మిషన్ పొందడానికి ప్రవేశపరీక్ష నిర్వహిస్తుండడంపై ఓ 11 ఏళ్ల విద్యార్థి సుప్రీంకోర్టు ను ఆశ్రయించాడు. ఈ విధానాన్ని ప్రశ్నిస్తూ.. న్యాయస్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. దిల్లీలో సీఎం శ్రీ స్కూళ్ల లో అధికారులు 6,7,8 తరగతుల్లో ప్రవేశాలకు కూడా ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొంటూ.. ప్రభుత్వ సర్వోదయ బాల్ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్న జన్మేశ్ సాగర్ అనే విద్యార్థి సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశాడు. ఈ చర్యలు ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం (2009) నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నాడు.

2025-26 విద్యా సంవత్సరానికి తాను సీఎం శ్రీ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్నట్లు జన్మేశ్ సాగర్ పిటిషన్‌లో తెలిపాడు. జులై 23, 2025న జారీ చేసిన ప్రభుత్వ సర్క్యులర్ ప్రకారం.. సెప్టెంబర్ 13, 2025న ప్రవేశపరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నాడు. ఇటువంటి ప్రత్యేక కేటగిరీ ఉన్న పాఠశాలల్లో ప్రవేశ పరీక్షలు నిర్వహించడం చట్టవిరుద్ధమని పిటిషన్‌లో తెలియజేశాడు. ఇందుకుగాను జులై 23 నాటి సర్క్యులర్‌ను రద్దు చేసి.. ప్రవేశపరీక్షల ద్వారా కాకుండా లాటరీ వ్యవస్థ ద్వారా విద్యార్థులకు అడ్మిషన్లు నిర్వహించేలా.. పాఠశాల యాజమాన్యాన్ని ఆదేశించాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరాడు.

## చొరబాట్లకు సిద్ధంగా సరిహద్దుల్లో ఉగ్రవాదులు.. బీఎస్ఎఫ్ ఐజీ వెల్లడి

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ: కశ్మీర్ లోయలోకి చొరబడేందుకు ఉగ్రమూకలు నియంత్రణ రేఖ వెంబడి లాంచ్ ప్యాడ్ల వద్ద కాపు కాస్తున్నాయని బీఎస్ఎఫ్ కశ్మీర్ ఫ్రాంటియర్ ఐజీ అశోక్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు నిఘా వర్గాల నుంచి తమకు సమాచారం ఉన్నట్టు చెప్పారు. అయితే ఉగ్రమూకల ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు తాము సర్వసన్నద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు.‘శీతాకాలం రావడానికి ముందు చొరబాటుదారులు కశ్మీర్ లోయలోకి ప్రవేశించేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. నవంబర్ వరకూ ఈ రెండు నెలల్లో చొరబాట్లకు అవకాశాలు ఉంటాయి. ఎందుకంటే ఆ తర్వాత ఆరు నెలలు చొరబాట్లకు అంతగా అవకాశం ఉండదని ఉగ్రమూకలకు బాగా తెలుసు. వారి యత్నాలను భగ్నం చేసేందుకు భద్రతా బలగాల అప్రమత్తంగా ఉన్నాయి’ అని బీఎస్ఎఫ్ ఐజీ తెలిపారు.

బాందిపోరా, కుప్వారా సెక్టార్లలోని ఎల్ఓసీ మీదుగా ఉన్న ల్యాంచ్ ప్యాడ్‌లలో ఉగ్రవాదుల ఉనికి ఉన్నట్టు గుర్తించామని తెలిపారు. వారు సమయం కోసం వేచిచూస్తున్నారని, అయితే ఆర్మీ, బీఎస్ఎఫ్ అధునాతన నిఘా సాధనాలతో ఎల్ఓసీ వెంబడి గట్టి పట్టుతో ఉన్నాయని చెప్పారు. ఈ ఏడాది ఇంతవరకూ రెండు చొరబాటు యత్నాలను భద్రతా బలగాలు విఫలం చేశాయని తెలిపారు.

## రూ.60,000 కోట్ల

### విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన మోదీ

మొదటి పేజీ తరువాయి

దేశవ్యాప్తంగా 8 ఐఐటీ ల విస్తరణకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ ఐఐటీల్లో వచ్చే నాలుగేళ్లలో 10,000 మంది కొత్త స్టూడెంట్లకు సీట్లు లభించనున్నాయి. గుజరాత్‌లోని సూరత్ జిల్లా ఉధనాతో బెర్హాంపూర్‌ను కలిపే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. రూ.1,400 కోట్లతో నిర్మించిన 34 కిలోమీటర్ల కోరాపుట్-బయిగూడ రైల్వే లైన్ డబ్లింగ్, 82 కిలోమీటర్ల మన్‌బార్-కొరాపుట్-గోరాపూర్ సెక్షన్‌ను ప్రధాని జాతికి అంకితం చేశారు. బీఎస్ఎన్ఎల్ స్వదేశీ టెక్నాలజీతో నిర్మించిన 97,500కు పైగా 4-జి టెలికాం టవర్స్‌ను ప్రారంభించారు. రూ.273 కోట్లతో సంబల్‌పూర్ సిటీలో నిర్మించిన 5 కిలోమీటర్ల ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు.

ఒడిశాలో 2024 జూన్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ రాష్ట్రంలో ప్రధాని మంత్రి పర్యటించడం ఇది ఆరోసారి. ఝార్సుగూడలో ఏడేళ్ల తర్వాత ఆయన పర్యటించారు. చివరిసారిగా 2018 సెప్టెంబర్ 22న ఒడిశాలో రెండో కమర్షియల్ ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించేందుకు ఇక్కడికి వచ్చారు.

## ఉపరితల ఆవర్తన ప్రభావం.. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి

మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో రానున్న రెండు, మూడు గంటల్లో 40కి.మీ కంటే తక్కువ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు ఆదిలాబాద్, హనుమకొండ, హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, కామారెడ్డి, కుమురంభీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

## డీఎంకేకు ఓటేస్తే

### భాజపాకు వేసినట్లే: విజయ్

మొదటి పేజీ తరువాయి

ఇటువంటి అవకాశవాద రాజకీయాలను ప్రోత్సహించొద్దని ప్రజలకు సూచించారు. 2021 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికార డీఎంకే ఇప్పటికీ అమలు చేయలేకపోయిందని విజయ్ విమర్శించారు. ప్రతిపక్ష పార్టీ అన్నాడీఎంకే నేతలు కూడా తమ నాయకురాలు దివంగత జయలలిత గారి ఆదర్శాలను మరిచిపోయారని అన్నారు. పైకి ‘అమ్మ’ పేరును జపిస్తున్నప్పటికీ భాజపాతో పొత్తు పెట్టుకోవడానికి రహస్యంగా చర్చలు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఇప్పటి వరకు తమిళనాడుకు ఏమి చేసిందని ప్రశ్నించారు. తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని విజయ్ ప్రజలకు హామీ ఇచ్చారు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో పోరు టీవీకేకు, డీఎంకేకు మధ్య జరగనుందన్నారు. కాగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్నాయి. ఎన్నికల్లో విజయం కోసం టీవీకేతో సహా ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే కసరత్తు చేస్తున్నాయి.

## బీసీ రిజర్వేషన్ జీవో రద్దు పిటిషన్‌పై విచారణకు హైకోర్టు అంగీకారం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ జీవో రద్దు చేయాలంటూ దాఖలైన హౌస్‌మోషన్ పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు తెలంగాణ హైకోర్టు అనుమతించింది. జస్టిస్ అభినందన్ కుమార్ శావిలి, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం మరికాసేపట్లో విచారణ చేపట్టనుంది. బీసీ రిజర్వేషన్లపై మాధవరెడ్డి హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ పిటిషన్ వేశారు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ నిన్న ప్రభుత్వం జీవో జారీ చేసింది. మూడు రోజుల క్రితమే ఈ రిజర్వేషన్లపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డి పిటిషన్ వేశారు. అయితే.. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా పిటిషన్‌ను విచారించలేమని కోర్టు స్పష్టం చేసింది. నిన్న జీవో విడుదల కావడంతో మరోసారి పిటిషనర్ కోర్టును ఆశ్రయించారు.

## తెలంగాణలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు.

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు

ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, ఫౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రెటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం సెప్టెంబర్ 28 2025

# వేములవాడ రూరల్ ఎస్ హెచ్ఓగా గా చల్లా వెంకట్రాజం




**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓగా చల్లా వెంకట్రాజం శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ఓ మాట్లాడుతూ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించవద్దని, చట్టాన్ని ఎవరు చేతిలోకి తీసుకోకుండా, ఏదైనా సమస్య వస్తే నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలని, ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా విధులు నిర్వహించిన వెంకట్రాజం ప్రస్తుతం రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ఓ గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని,బాపూజీ ఆశయాల మేరకు వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని చెప్పారు.దేశ స్వాతంత్ర్యోద్యమం,తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఆయన అలుపెరగని పోరాటం చేసి తన జీవితాన్నే అంకితం చేశారని గుర్తుచేశారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి స్వశక్తితో ఎదిగిన మహోన్నత వ్యక్తి ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని ఎస్పీ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవి,ఆర్.ఐ లు మధుకర్, రమేష్,ఏ. ఓ పద్మ,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులను ఘనంగా సన్మానించిన జాడి బాల్రెడ్డి



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 27**
కరీంనగర్ 18వ డివిజన్ రేకుర్తి విజయ దుర్గ కాలనీలో పీఎం మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవా భాగంగా పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున దివ్యాంగులను ఘనంగా సన్మానించారు. జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ పీఎం మోడీ అన్ని వర్గాల వారిని గుర్తిస్తున్నారని అలాగే పేదవారికి , అన్ని వర్గాల కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందున్నారని , పేదవారి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా కన్వీనర్ గంట్ల నరసింహారెడ్డి ,బూత్ అధ్యక్షులు నాంపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను సన్మానించిన పశ్చిమ జోన్ బిజెపి నాయకులు.



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 27**
ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి, అక్టోబర్ రెండవ తేదీ గాంధీ జయంతి వరకు నిర్వహిస్తున్న సేవా పక్షంలో భాగంగా శనివారం పశ్చిమ జోన్ 17వ డివిజన్లోని 363 బూతు కేంద్రంలో బూత్ అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్ ఆధ్వర్యంలో వికలాంగుల కాలనీ కమ్యూనిటీ హాల్లో దివ్యాంగులు బాశెట్టి అరుణ, ఇప్పకాయల ప్రభాకర్, షేర్ల శ్రీనివాస్, మేకలచలం, బాసెట్టి యాదగిరిలను బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి, నాయకులునరహరి లక్ష్మారెడ్డి, బొంగోని పరశురాములు, పోతు జగదీష్, దుర్గం మోహన్ గార్లు ఘనంగా సన్మానించడం జరిగింది.

# కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు కడదాక కొనసాగిద్దాం.. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట :సెప్టెంబర్ 27**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తులలో కొండ లక్ష్మణ్ బాపూజీ ప్రముఖుడని, ఆయన ఆశయాలను అందరూ కడదాక కొనసాగించాలని శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపాలిటీ కార్యాలయంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలన ఘనంగా నిర్వహించామని కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు
ఆనాడు నిజం నిరంకుశ పాలనకు, బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యక్తిరేకంగా పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో గాందేయ మార్గంలో పోరాటం చేసిన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ఇంటిని సైతం త్యాగం చేసిన వ్యక్తి ఆయన అని కమిషనర్







అయాజ్ కొనియాడారు. తెలంగాణ వస్తే మన నీళ్ళు మనకు వస్తాయని, మన నిధులు మనకు వస్తాయని, మన యువతకు ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఆయన చేసిన పోరాటం ఒక పునాది అని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్మారకంగా నేడు ఆర్టికల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన 1952లో శాసన సభ్యునిగా, రెండు పర్యాయాలు రాష్ట్ర మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ గా పదవులు అధిరోహించారని, చివరకు రాష్ట్ర మంత్రిగా అవకాశం వచ్చిన తెలంగాణ ప్రత్యేక సాధన కోసం తృణప్రయంగా లక్ష్మణ్ బాపూజీ వదులుకున్నాడని ఆయన అన్నారు. నేటి యువత ఆయన చూపిన మార్గంలో, ఆయన ఆశయాలను కొనసింగించాలని ఆయన కోరారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, జె. ఏ. వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మహేష్, సదానందంలతో ఈ ఈ శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్లు పలువురు పాల్గొన్నారు.

# మాగోడు వినే నాధుడే లేడు రాజకీయా నాయకులు మారిన మా తలరాతలు మారలేవు

**- నిరుపేద పిట్టల నివాసులు**
**- 30 సంవత్సరాల నుంచి ఇదే గుడిసెలో ఉంటున్నాం**
**- మమ్మల్ని పట్టించుకునే వారే లేరు**

**కరపత్రం ప్రతినిధివెల్దుర్తి మాసాయిపేట సెప్టెంబర్ 27**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని గత 30 సంవత్సరాల నుంచి స్థానిక జిల్లా సహకార సంఘం కేంద్రం ఎదురుగా ఉన్నటువంటి ఖాళీ ఉన్న స్థలంలోని నివాసం ఉంటున్న పిట్టల కుల జాతికి చెందిన నిరుపేదలు నివాసం ఉంటున్నారు గత కొన్ని రోజుల క్రితం ఆ స్థల యజమాని వచ్చి ఈ స్థలంలోని మీ గుడిసెలను తొలగించుకొని ఇక్కడి నుండి వెళ్లిపోవాలని వారిని ఆదేశించారని పిట్టల బూదవ్వ పిట్టల చిన్న పిట్టల పప్పీ పిట్టల నవీన తెలియజేశారు వారు నిత్యం గ్రామ చుట్టుపక్కల ఉన్నటువంటి చిట్టాడువిలో చిరు పండ్లను తీసుకువచ్చి గ్రామంలో అమ్ముకొని కుటుంబ భారాన్ని పోషించుకుంటామని 30 సంవత్సరాల నుండి అదే స్థలంలో ఉంటున్నామని తన యజమాని వచ్చి



ఇక్కడ నుండి వెళ్లాలని తెలపడంతో ఎక్కడికి జిల్లాలో తెలియని అయోమయంలో ఉన్నామని గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి ఇంటి ముందు రా వర్షపు నీళ్లు నిలవడంతో విష సర్పాలు రావడమే కాకుండా దోమలు ఈగలతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని మాపై ఏ అధికారి నాయకులు కూడా కనికరించకుండా ఇప్పటివరకు మా పిట్టల జాతికి ఎటువంటి ప్రభుత్వ నుండి సహాయ సహకారాలు లేవని మాపై ఎందుకు అంత కఠిన కక్ష సాధింపులు చేస్తున్నారో ప్రజా నాయకులు ఇకనైనా మేము ఉన్నాము అనే ఉద్దేశంతో మాకు కూడా ఎంతో సహకరిస్తూ మాకు కూడా సహాయం చేయాలని పత్రిక రూపకంగా కోరుకుంటున్నామని ఎన్నికల సందర్భంలో ప్రతి నాయకుడు ఎన్నికలలో నిలబడినటువంటి వారు వచ్చి మాకు ఓటెయ్యండి అంటూ బ్రతిమిలాడుకుంటూ ఓటు వేయించు కుంటున్నారే తప్ప మాకు ఇలాంటి సహాయ సహకారాలు చేయడం లేదని మా కుటుంబ సభ్యులు తో సహా రాత్రి పగలు అనే తేడా లేకుండా అడవుల పొంటి వెళ్లి ఏదో ఒక జీవులను తీసుకువచ్చి గ్రామాలలో విక్రయిస్తుంటేనే మా కుటుంబ పోషణ జరుగుతున్నాయని వారు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా ప్రభుత్వ అధికారులైన ప్రజా నాయకులైన మాపై కనకరం చూపించి మాకు సొంత గూటిని నిర్మించుకొని దారి చూపాలని కోరుకుంటున్నామని వారు తెలియజేశారు

# వికసిత్ భారత్ లో యువత పాత్ర కీలకం

**- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 27**
వికసిత్ భారత్ లో యువత పాత్ర కీలకమని, యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం రోజున కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం లో వరంగల్ జిల్లా వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమ గోడ ప్రతిని కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూవికసిత భారత్ ని నిర్మించేందుకు యువత
అంతా ఒక్కతాటిపైకి వచ్చి, దేశ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే త్వరతగతిని దేశం అభివృద్ధి చెందుతుందని






తెలిపారు. యువత స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకోని క్రమశిక్షణ, విలువలు, దేశభక్తి, సామాజిక స్ఫూర్తితో ముందుకి సాగాలన్నారు., ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 2047 వరకు భారత దేశాన్నీ విశ్వ గురువుగా , వికసిత భారత్ గా చేయడమే లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రస్తుతం వికసిత్ భరత్ యంగ్ లీడర్స్ క్విజ్ లో యువత అందరు పాల్గొనాలని, క్విజ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికీ ప్రధాన మంత్రి ని కలిసే అవకాశం తో పాటు జాతీయ యువజన ఉత్సవాల లో పాల్గొనే అవకాశం కూడా ఉందని తెలిపారు. వాగ్దేవి కళాశాల లో త్వరలో నిర్వహించే వికసిత్ భరత్ సదస్సు కు వస్తానని బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. అలాగే
వికసిత్ భారత్ కార్యకమాన్ని ముందుకు తీసుకెళ్తున్న కళాశాల జాతీయ సేవ పథక కార్యక్రమ అధికారి ప్రొఫెసర్ మొహమ్మద్ ఆజమ్ ని వాగ్దేవి కళాశాల విద్యార్థుల ను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుంజేటి శివ తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని సెప్టెంబర్ 27:**
స్వాతంత్ర సమరయోధుడు, తొలి మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని.. మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు



దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారని, 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండా లక్ష్మణ, తర్వాత 1967, 1972లో భువనగిరి నుంచి అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహించారన్నారు. 1957-60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్గా, అనంతరం దామోదరం సంజీవయ్య క్యాబినేట్లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారన్నారు. 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ కోసం ఉద్యమించి, ఉద్యమకారులతో ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష, ఢిల్లీలో జంతర్మంతర్లో సత్యాగ్రహం చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పారని, వారి జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, శేఖర్, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
ఆదివారం సెప్టెంబర్ 28 2025

# వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ




**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని సెప్టెంబర్ 27:** గోదావరిఖని గౌతమ్ నగర్ సమీపం వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో బతకమ్మ, దసరా పండుగ సందర్భంగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆర్సి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ సలహాదారులు కజాంపురం రాజేందర్, లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం అధ్యక్షులు, వడ్లకొండ ఎల్లప్ప, సంస్థ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వేముల రమేష్, భూపాలపల్లి జయశంకర్ అధ్యక్షులు ఉప్పల పవన్ కుమార్ హాజరై మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం లాగా ఈశ్వర కృప వృద్ధాశ్రమంలోని వృద్ధులందరికీ నూతన వస్త్రాలు పంపిణీచేయడం జరిగింది అని తెలిపారు. ఉప్పుల పవన్ కుమార్ సహాయ సహకారంతో నిరస్యరాశ్యులైన వృద్ధులకు పండగ సందర్భంగా నూతన వస్త్రాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆశ్రమంలోని వృద్ధులు అందరిలాగే పండగలు జరుపుకోవాలని ఉద్దేశంతో వారికి వస్త్రాల పంపిణీ చేయడం జరిగింది అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ముందు ముందు ఆశ్రమ లోని వృద్ధులకు ఎలాంటి అవసరాలు అయినా తోడుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ డైరెక్టర్లు ఎల్ మాధవ రెడ్డి, ఆకిరెడ్డి రామచంద్రా రావు, ఆశ్రమ గౌరవ సలహాదారుడు సీతారాం రెడ్డితో పాటు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు అసత్యపు ప్రచారాలు మానుకోవాలి



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట సెప్టెంబర్ 27**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో రామన్నపల్లి గ్రామంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కోలకాని రాజు నిన్నటి రోజున మాట్లాడుతూ స్పెషల్ డెవలప్ పండ్ నుండి సిసి రోడ్డు డ్రైనేజీకి నేను నిధులు తీసుకొచ్చాను అని అసత్యపు ప్రచారం చేసుకుంటున్నారని దీనిని ఖండిస్తూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశానికి కోటి మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మూడో వార్డు మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ లు మాట్లాడుతూ మూడో వార్డుకు వచ్చిన నిధులు కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు సహకారంతో నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు వచ్చిన నిధులతో కోలకానికి రాజుకు ఎలాంటి సంబంధం లేదని ఫేస్బుక్లో వాట్సాప్ లో అసత్యపు ప్రసారాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇతనికి ధైర్యం ఉంటే కేంద్ర మంత్రి బండి సంజయ్ నుంచి నిధులు తీసుకొచ్చే దమ్ము లేదని
ఇప్పటికైనా అసత్యపు ప్రచారాలు మానుకోకపోతే రానున్న రోజుల్లో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి మూడో వార్డు మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మూడో వార్డు సభ్యులు బోవనగిరి ప్రశాంత్. రెండ్ల సుమంత్. ఎడ్ల మహేందర్. రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# బతుకమ్మ తెప్ప వద్ద బ్రహ్మాండమైన ఏర్పాట్లు

- గతం కంటే భిన్నంగా ఏర్పాట్లు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, గతం కంటే భిన్నంగా ఏర్పాట్లు ఉన్నాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి బతుకమ్మ తెప్ప వరకు నిర్వహించిన అమ్మవారి ఊరేగింపులో పాల్గొని తెప్ప వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ పట్టణములో జరిగే సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, వేములవాడ లో 7 రోజులకు బతుకమ్మ పండుగ జరుకోవడం రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకత అని, ఇక్కడికి వచ్చిన కొడళు ,, ఇక్కడి ఆడ బిడ్డలు తమ పుట్టింటిలో, మెట్టినింట్లో బతుకమ్మ పండుగ జరుపుకుంటారని, ప్రకృతి ఆరాధ్య పండుగ మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగని, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ కష్టసుఖాలనూ, ప్రేమా ఆప్యాయతల్నీ బతుకమ్మ పాటలుగా మేళవించడం అందులో భాగమని, పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. మున్సిపల్ పక్షాన పట్టణంలో సద్దుల బతుకమ్మ, దసరా కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోనె అన్వేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆర్జీ 1 ఏరియాలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు నిర్వహించాలి



- జీఎం డి.లలిత్ కుమార్


**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని సెప్టెంబర్ 27:**
తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టె బతుకమ్మ పండుగ సందర్భముగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు సింగరేణియులు, వారి కుటుంబసభ్యులతో ఈ పండగను ఆనందోత్సహాలతో జరుపుకునే విధంగా ఫ్యామిలీ డే సద్దుల బతుకమ్మ సంబరాల కార్యక్రమాన్ని భారీ ఎత్తున స్థానిక ఆర్.సి.ఓ.ఏ క్లబ్ లో సోమవారం సాయంత్రం 6 గంటల నుండి బతుకమ్మ ఆటపాట కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించబడునని ఆర్.జి. 1 ఏరియా జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. ఈ సందర్బంగా అధికారులతో కలిసి ఆర్.సి.ఓ.ఏ క్లబ్ ను సందర్శించారు. అందంగా అలంకరించిన బతుకమ్మలకు ప్రథమ, ద్వీతీయ, తృతియ, కన్సోలేషన్, లక్కీ డిఫ్ బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని, బతుకమ్మ సంబురాలలో మహిళా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత మహిళలు బతుకమ్మలతో అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని జీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం ఏరియ వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజియం సివిల్ వరప్రసాద్, డి.వైఎస్.సి సివిల్ వసంత్ కుమార్, డిప్యూటి పర్సనల్ మేనేజర్ వేణు, సీనియర్ పిఒ లు శ్రావణ్ కుమార్, హన్మంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల రిజర్వేషన్లతో ఎడమొకం పెడ ముఖంతో అధికార పార్టీ

- ప్రజా రాజకీయ నాయకులు
- పరిపాలనపై విస్కుతో ఉన్న కార్యకర్తలు నాయకులు




**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేటసెప్టెంబర్ 27**
తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన తెలంగాణ ఓటర్లు రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలని ఉద్దేశంతో తెలంగాణ ఓటర్లు గత పది సంవత్సరాల పరిపాలన సాగించినటువంటి బిఆర్ఎస్ పార్టీకి చెరమగీతం పాడి మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో ఇంద్రమ్మ రాజ్యాన్ని చూడాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ఓటర్లు ఓట్లు వేసి మరి గెలిపించుకుంటే ఓటర్లకు తగిన గుణపాఠం చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వమేనని పలువురు ఓటర్లు ఆరోపిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు అయి రెండు సంవత్సరాలు గడుస్తున్న సందర్భంలో స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహించకపోవడంతో కూడా తెలంగాణ ఓటర్లు కాంగ్రెస్ ప్రభుత్వం పై విరక్తి లో ఉన్నటువంటి సందర్భం ఎట్టకేలకు ఎన్నికలను నిర్వహించాలని ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారికి ఎటువంటి అనుకూలమైనటువంటి రిజర్వేషన్లు రాకపోవడంతో తమ సొంత పార్టీపై కాంగ్రెస్ పార్టీ నాయకులు విరక్తి లో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ వీడని సరియైన నాయకులకు న్యాయం జరగలేదని గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ ఒకే జెండా ఒకే మాట అని విధంగానే కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారికి న్యాయం జరగలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరువును ఆరోపణలు చేస్తున్నారు నేడు తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి కి చెందకాపోవడానికి కారణం స్థానికంగా సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు లేకపోవడంతోనే తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధిలో కుంటూపడ్డాయని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల రిజర్వేషన్లు ఎవరికి సమూచితంగా ప్రకటన రాకపోవడంతో మరింత తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నటువంటి గ్రామాల అభివృద్ధి పనులు వెనుకంజులోనే ఉండవచ్చునని వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన రెండు సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో ఎటువంటి అభివృద్ధి చెందలేదని ఎంపీటీసీ జెడ్పిటిసి రిజర్వేషన్లతో కూడా గ్రామాలు కుటుబడుతాయని అభిప్రాయాలను పలువురు నాయకులు పాలు పార్టీల ప్రజా నాయకులు వ్యక్తం చేస్తున్నారు



# రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా ఎం. హరిత

- ఇక్కడి కలెక్టర్ సందీప్ కుమార్ జా బదిలీ

**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా ఎం. హరితను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ జాను హైదరాబాద్ కు బదిలీ చేశారు. ఎం. హరిత, తెలంగాణ కేడర్‌కు చెందిన 2013 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి, అనేక పదవులను నిర్వహించారు. ఆమె గతంలో జాయింట్ సెక్రటరీ, విద్యాశాఖగా, అలాగే సహకార శాఖ డైరెక్టర్, రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ గా, అంతకుముందు 2022లో డిప్యూటీ సెక్రటరీ, విద్యాశాఖ, అలాగే వరంగల్ రూరల్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వర్తించనున్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవం:

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 27**





రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్థాపనకు 100 సంవత్సరాలు (సెప్టెంబర్ 27 1925) పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని ద్వారకాపురి మండలంలోని కాపువాడ బస్తీలో విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ధనపురి సాగర్, హామ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మాట్లాడుతూ 1925లో ప్రారంభమైనప్పటి నుంచి సంఘ్ ఎల్లప్పుడూ సేవే పరమో ధర్మః అనే సూత్రంతో సమాజానికి అంకితమైంది. దేశనిర్మాణం, సామాజిక సేవ, విపత్తుల సమయంలో సహాయం, సాంస్కృతిక విలువల పరిరక్షణఇవన్నీ సంఘం కృషిలో భాగం. ఈ కార్యక్రమానికి వక్తగా హాజరైనటువంటి ఆర్ఎస్ఎస్ నగర ప్రచార ప్రముఖ కట్ట వేణుగోపాల్ మాట్లాడుతూ సంఘ్ మనలో ప్రతి ఒక్కరికి స్వార్థరహిత భావం, క్రమశిక్షణ, సోదరభావం ఎంత ముఖ్యమో నేర్పింది. ఈ లక్ష్యంతో ఎన్నో స్వయంసేవకులు తమ జీవితాలను సమాజానికి, దేశానికి అంకితం చేశారు. ఈ శతజయంతి వేడుక సందర్భంగా, గత విజయాలను మాత్రమే స్మరించకుండా, రాబోయే తరాలకు స్ఫూర్తి నింపి, సంఘ్ లక్ష్యాలను మరింతగా ముందుకు తీసుకెళ్లాలని మనమందరం సంకల్పించాలనీ. ప్రతి పౌరుడు తమ బాధ్యతలను తెలుసుకోవాలని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 10 గణ వేషధారి స్వయం సేవకులు , మాతలు బాలలు పాల్గొన్నారు .

# అంబేద్కర్ యూనివర్సిటీ అడ్మిషన్ లకు గడువు పొడగింపు

- ఖని డిగ్రీ కాలేజీ కోఆర్డినేటర్ డాక్టర్.సుబ్బారావు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని సెప్టెంబర్ 27:**



తెలంగాణ రాష్ట్రంలో డా.బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యునివర్సిటీలో డిగ్రీ మొదటి సంవత్సరంలో బి.ఎ. బీకాం.బీ ఏసి, కోర్సులలో 2025-26 విద్యా సంవత్సరం కు గాను అడ్మిషన్ లకు అక్టోబర్ 10 వరకు గడువు పెంచడం జరిగిందని ప్రభుత్వ డిగ్రీ అండ్ పి.జి కళాశాల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగం చేస్తున్నటు వంటి వారు కూడా అర్హులేనని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా రెగ్యులర్ ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లమా, ఒకేషనల్ కోర్సులు,10o2 కోర్సులలో ఉత్తర్ణులైన అర్హులని ఆయన తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరాలనుకున్న విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 7382929655 లో సంప్రదించాలని ఆయన కోరారు.